

తండ్రిపోలిక

ఇల్లిందల సరస్వతీదేవి

రాత్రి పదిగంటలవేళ. అనంతరావుచేతులు రెండూ వెనక్కు పెట్టుకొని వాకిలి వరండాలో పచారు చేస్తున్నాడు.

ఉదయము ఏడుగంటలకు కాఫీ తాగి, ఇంటినుంచి బయటికి వెళ్ళిన కొడుకు అంత వరకూ ఇంటికి రాకపోవటము అనంతరావు మనసును కలచివేస్తున్నది. కొడుకుమీద కోపము పుట్టకొద్దీ పెరిగిపోతున్నది. తలచు కొన్న కొద్దీ ముఖము జేవురించిపోతున్నది. ఒళ్ళంతా ఆవేశముతో ఒణికిపోతున్నది. ఎంత రాత్రయినాసరే—ఇంటికి రాగానే అడగదలచిన నాలుగు మాటలూ ముఖముమీదనే అడిగి వేయాలన్న నిశ్చయానికి వచ్చి—మరింత వేగముతో పచారుచేయటము మొదలుపెట్టాడు.

పదకొండు గంటలు కొట్టిన చప్పుడు విన బడ్డది. ఇక ఆనాటికి కొడుకు రాడేమో నను కొని, విసుగుదలతో వీధి తలుపులన్నీ భద్రముగావేసి, అనంతరావు తన గదిలోకి వెళ్లుతుండగా—పెరటి త్రోవన ఎప్పుడు వచ్చాడో కొడుకు. తల్లి చేత అన్నము పెట్టించుకొని తింటున్నాడు!

కొడుకు ప్రవర్తనవల్ల అనంతరావు మన సంతా చెదరిపోయింది. దానికితోడు తండ్రి కంటబడకుండా ఉండాలని చడీచప్పుడూ లేకుండా పెరటిత్రోవన వచ్చి తల్లిచేత అన్నం పెట్టించుకొని తింటున్నాడు కొడుకు. దీనితో తన రక్తమే తనపట్ల అంత కృతఘ్నత్వము చూపుతున్నదన్న అనుమానము రూఢిఅయింది. అతడి మనసంతా మంచువలె నీళ్లు కారడము మొదలుపెట్టింది. జీవితములో ఓటమి ప్రారంభమయినదేమోనన్న శంక కలిగిన వెంటనే ఆవేశ మెక్కువయింది.

"శేఖరమ్ నీవుపగలంతా ముఖం తప్పించి తిరిగావు. అయినా నా ప్రశ్నకు జవాబు ఇవ్వవలసిన బాధ్యత నీమీద అట్లాగే ఉన్నదిసుమా! విద్యావంతుడవయినందుకు ఇంతో అంతో విజ్ఞానాన్ని కూడా ఆర్జించావనుకున్నాను. అయితే నా ఊహ పొరబాటేనా?" అంటూ తన మనసులో రేగిన కలతనూ, కొడుకుమీద కలిగిన ఏహ్యభావాన్నీ వ్యంగ్యార్థములో బైటికి అనేసి, అనంతరావు తన మనసును తేలికపరుచుకోవటానికి ప్రయత్నించాడు.

ఇంతలో తల్లి కూర మారువడ్డించ

తండ్రి పోలిక

పోయింది. శేఖరమే చెయ్యి అడ్డం పెడుతూ, మంచినీళ్ల గ్లాసు అందుకున్నాడు. "కూర చాలా రుచిగా ఉంది నాన్నా!" అంటూ తల్లి అట్లాగే నిలబడి వెయ్యబోయింది. "ఏటిరుచి నాకు తెలిసే సమయమా ఇది?" అంటూ శేఖరమ్ తల్లి కళ్ళల్లోకి చూశాడు.

"ఏమాటా మాట్లాడవేం?" అంటూ పొడిచినట్టు ప్రశ్నించాడు అంతలోనే అనంతరావు.

"నాన్నా! మీరు చెప్పినమాట, నేను ఎప్పుడు వినలేదు? ఇప్పుడయినా వినటానికి సిద్ధంగా ఉన్నాను — కాని ... ఈ ఒక్క విషయములో మన్నించండి. నేను బాగా ఆలోచించుకొనే జవాబు ఇస్తున్నాను," అన్నాడు శేఖరమ్ తలవంచుకొని.

"కాదురా బాబూ! మేము కట్నంకోసము ఆశపడుతున్నామనుకుంటావేమో! ఇతరుల ధనము నాకు తృణప్రాయము. మేము చూపించిన సంబంధము విషయములో అభిప్రాయపడినదేమిటంటే— గౌరవము గల కుటుంబమని — వంశమర్యాదలు మంచి వనిను... తెలిసిందా? పెద్దవాళ్ళు ఇంత దూరము ఎందుకు చెపుతున్నారో కాస్త గ్రహించుకో—" అన్నాడు కొద్దిగా హెచ్చించిన కంఠధ్వనితో.

"నేను బాగానే ఆలోచించాను నాన్నా! మనసులు కలియనిదే పెళ్లి అనిపించుకోదని ఎంతమంది విషయములో మీరు అనలేదు? ఆ పిల్ల నాకిష్టము లేదో అని నేను వెయ్యిసార్లు చెప్పాను. అయినా మీరు మళ్ళీ బలవంతం చేస్తున్నారంటే, నన్ను జీవిత పర్యంతమూ బాధపడమనేగా మీ ఉద్దేశం? ఈ కాలంలో కూడా బలవంతపు వివాహాలు జరుగుతాయంటే మనకే కాదు, మన దేశానికి కూడా అప్రతిష్ఠ. ఈ విషయంలో ఇంతకంటె నన్నెక్కువ వాగించరనుకుంటాను-" తలవంచుకొని భోజనప్పళ్ళెములో చూపుడు వేలితో గీతలుగీస్తూ ఉదాసీనంగా పక్కకు జరిగాడు.

"అయితే నీవు స్వతంత్రుడవని ప్రకటించావన్నమాట. నిన్ను పెంచి పెద్దవాడిని చేసినందుకు మంచిబుద్ధి చెప్పావు. ఇంకా నీకు పెద్దచదువు చెప్పించి, ఏమిటేమిటో చేదామని కలలుగంటున్నాను"-భుజముమీద వేసుకొన్న తువాలను రెండుసార్లు దులిపి మళ్ళీ వేసుకున్నాడు అనంతరావు. గది చివరివరకు వెళ్ళి మళ్ళీ వచ్చాడు. కొడుకు ఇంకా పీటమీదనే కూర్చున్నాడు. తల్లి మాత్రం గోడకానుకొని నిలబడ్డది.

"అయితే నీవు స్వతంత్రుడవుగానే ఉండు" అంటూ గబగబా అడుగులు వేసుకొంటూ వెళ్ళి అనంతరావు తన గదిలో మంచముమీద పరుపు దులుపుకొని పడుకున్నాడు. శేఖరమ్ మీది కోపాన్ని ఎన్ని మాటలలో వెళ్ళగక్కినా అతడి మనసు తేలిక పడలేదు. కాగా మరింత భారంగా తోచింది; అనేక రకాలుగా బాధించటము మొదలు పెట్టింది.

పెదకొడుకు - చేతికి ఎదిగినవాడు! అందులో చదువంతా ముగించుకుని సంపాదనకు సిద్ధంగా ఉన్నవాడు. వీడిని ఆదర్శంగా పెట్టుకొని మిగతా పిల్లలంతా ఈ బాటన నడవాలని అనంతరావు ఆశించాడు. పెదకొడుకు వంశానికి తల్లివేరువంటివాడని భావించి ఏ చిన్న లోపమూ లేకుండా పెంచాడు. శేఖరమ్‌లో ఉన్న ఉత్తమ గుణాలను చూసి పొంగిపోయేవాడు. ఒక్కొక్కసారి అతడి సంతోషము మేరలు దాటేది.

అనంతరావు మంచముమీదినుంచి లేచి, పడక కుర్చీలో కూర్చున్నాడు. మిగతా పిల్లల గతేమిటని నొసలు కొట్టుకున్నాడు. తన కష్టము - ఇరవై రెండేళ్లుపడ్డ కష్టమూ వృథా అవుతుందా? అయితే గతేమిటి? జుట్టు పీక్కున్నాడు; కళ్లు నులుపుకున్నాడు. కుర్చీమీదినుంచి లేచి బల్లమీది పుస్తకాలన్నీ సర్దిపెట్టుకొన్నాడు. కాలెండరులో తేది మార్చి కొత్తది పెట్టాడు.

అంతలో ఇంట్లో దీపాలన్నీ ఆర్పి కాంతమ్మ వచ్చింది. ఆమె మొదటినుంచీ బలహీనురాలు. అయినా వేళకు పని చేసుకొని మంచముమీద పడుకొంటుంది. యథావిధిగా వంటచేసి పిల్లలకూ పెనిమిటికీ వడ్డిస్తుంది. కొడుకు అటు వెళ్ళగానే, తన మంచము దగ్గరికివచ్చి పడుకోబోయింది. ఆమెను చూడగానే అనంతరావుకు ఆవేశ మెక్కువయింది.

"అటువంటి పనికిమాలిన వెధవను నేనుచూడకుండా అన్నం పెడుతున్నావా? అయితే నీకూ వాడుచేసేపని ఇష్టమన్నమాట. మిగతా పిల్లలగతి ఆలోచించవన్నమాటేగా నీవు

అది న్యాయం

మేష్టరు:— నీపక్కన నిద్ర పోతున్న సుబ్బారావుని లేపుతావా రామ్మూర్తీ!

రామ్మూర్తి:— మీరే నిద్రబుచ్చారు గనుక మీరే లేపండిసార్.

* * *

రష్యా చూట్టానికి వెళ్లిన యాత్రికుల జట్టుకి రష్యన్ అధికారులు శరవేగంతో రష్యా చూపించేస్తున్నారు. జట్టులో ఒకడు ఇంకొకణ్ణి ఇలా అడిగాడు:

"ఇది లెనిన్‌గ్రాడా, స్టాలిన్‌గ్రాడా?"

"ఇవ్వాళ శుక్రవారమా శనివారమా?"

"శనివారం."

"స్టాలిన్‌గ్రాడ్."

“ఇదేమిటి, కుంటుతున్నావేం?” అని రామారావు సుబ్బారావును అడిగాడు.

“రోడ్డు ప్రక్కన గోతిలో సిగరెట్టు పారేసి ఆర్పేద్దామని కాలు వేశాను” అన్నాడు సుబ్బారావు!

కూడా! మన గతేమిటని ఎన్నడయినా ప్రశ్నించుకొన్నావా? వాడి వొక్కడిని చూసుకుంటే నీకు రేపటి సంగతి అక్కర్లేదూ?” ఈ మాటలన్నీ విసురుగా అనేసి మళ్ళీ గదిలో దీపము పెట్టాడు అనంతరావు.

కాంతమ్మ నిర్ఘాంతపోయింది. అయినా తొందరపడదలచుకోలేదు. తనుజవాబియ్యకపోతే ఆయన తగుతాడనుకొని అప్పటినుంచీ నోరు కట్టేసుకొనే ఉంది.

“మాట్లాడవేం” అన్నాడు అనంతరావు ఆమె ముఖములోకి చూస్తూ.

“మాటపట్టింపులకూ, భోజనానికీ సంబంధం లేదనుకొని అన్నం పెట్టాను,” అని దుప్పటి కప్పుకుంటూ పక్కకు తిరిగింది “తాడు తెగేవరకూ లాగకూడదనుకొని, రారా నాయనా! అన్నాను,” అంటూ కళ్ళు మూసుకొన్నది.

విసురుగా వెళ్లి అనంతరావుకూడా తన మంచందగిరికివెళ్ళాడు. దిండ్లన్నీ సర్దుకున్నాడు. ఒక మఫ్లరు తెచ్చి తలకు చుట్టుకొని పడుకున్నాడు. అంత మెత్తగా ఉన్న పరుపుమీద అతడి దేహము ఆనలేదు, ఏదో పొడుస్తున్నది. ఎక్కడినుండో పొగలూ, సెగలూ తాకుతున్నాయి. ఆబాధకొద్దీ కళ్ళుమూసుకునే తనలో తాను మాట్లాడుకోవటం మొదలుపెట్టాడు. ‘నా జీవితంలోనే ఎన్నికష్టాలు పడ్డాను! నా సిరికిమించి పిలలను పెంచాను. ఒకడు పైకివస్తే మిగతావాళ్లను వాడే సంరక్షిస్తాడనుకున్నానే! ఈ శేఖరాన్ని కిందికి దించకుండా కంటిలో పాపమాదిరిగా కాపాడానే. అటువంటివాడు కాస్తా భ్రష్టుడయిపోతున్నాడు ప్రణయమూ; ప్రేమా అని వల్లిస్తున్నాడు! ఏ పిల్లను పెళ్ళిచేసుకున్నా రంభలా కనబడుతుంది. ప్రేమకూడా దానంతటఅదే పుట్టుకొస్తుంది. ఎంతయినా శేఖరమ్ అనుభవము లేనివాడు. అయినా ఇతరులు చెప్పినప్పుడు వింటే ఎంత బాగుంటుంది? తండ్రి అనుభవాన్ని ఆదర్శంగా పెట్టుకొనే సదవకాశము లోకంలో ఎందరు కొడుకులకు లభిస్తుంది? తెలివిగలవాడుగాని వినియోగించుకోలేడు. ఈ పెళ్లివల్ల శేఖరానికే కాదు. కుటుంబానికంతా నష్టము. ఈ నష్టానికి పరిహారము ఉండదు” అనుకుంటూ దొర్లటము మొదలుపెట్టాడు ఆ దొర్లటంలో అతడికి ప్రస్తుతావస్థ అడుగునపడి నలభైఅయిదు సంవత్సరాలనాటి చరిత్ర పైకి తేలి కళ్లకు కట్టినట్లయింది.

* * *

అనంతరావు కప్పుడు సరిగ్గా శేఖరమ్ వయసే ఉంటుంది. బి. ఏ చదువుతున్నాడు. ఎక్కడయినా ఉద్యోగములో ప్రవేశించి తమకు కాస్త ఆధారమవుతాడని తండ్రి సీతయ్యగారు గంపెడాశతో ఉన్నాడు. ఆడపిల్లల పెళ్ళిళ్లవరకు ఎదిగిన కుమారుడివల్ల సహాకారము లభిస్తుందని ఆయన పొంగిపోయాడు.

అనంతరావు రెండవ సంవత్సరము బి. ఏ. లో ఉండగా వితంతుశరణాలయం మేనేజరు అప్పుడప్పుడు ఇతడిని పలకరిస్తూ ఉండేవాడు. మేనేజింగు కమిటీలో ఉన్నవారి నందరినీ పరిచయము చేశాడు. అనంతరావు తన తీరిక సమయాల్లో వాళ్ళతో చేరి కబుర్లు చెప్పుతూ ఉండేవాడు.

ఆ శరణాలయపు సహాయ కార్యదర్శి వయోవృద్ధుడు. అనంతరావు కనబడినప్పుడల్లా బాలవితంతువుల బాధలను గురించి కళ్ళకు కట్టినట్టుగా—హృదయం కరిగిపోయేటట్లు వర్ణించి యువకులే వాళ్లను రక్షించాలని ఉద్బోధించేవాడు. అవన్నీ వినగా వినగా అనంతరావుకు ఆ ఆశ్రమములో ఉన్న ఒక వితంతువును వివాహమాడాల హృదయం ఉరకలు వేస్తూ ఉండేది. అతడిని ఎదలో దేశభక్తి, సంఘ సంస్కారమూ పొంగి పొర్లిపోయేది తానొక్కడే కాదు.



“ఇసై విరుందు”—ప్రతిశుక్రవారము రేడియో సిలోన్ 41.72మీటర్లమీద సాయంత్రం 6-30 నుండి 6-45 వరకు విని ఆనందించండి.

★ తండ్రిపోలిక ★

తన కాలేజీలో ఉన్న విద్యార్థులందరూ ఆ వితంతువులను వివాహమాడి సంఘాన్నీ, దేశాన్నీ ఉద్ధరించకూడదా అన్న ఆవేశము కలిగేది.

అనంతరావు హృదయము సంస్కరణ కోసమని గంతులు వేసేది కాని ఆ శరణాలయములో ఉన్న వితంతువులలో కంటికి వచ్చిన పిల్ల నెవరినీ వివాహమాడా లనిపించేది కాదు. మేనేజరు 'నీ కంటికి వచ్చిన పిల్లను చూసుకోవయ్యా!' అని అంటున్న కొద్దీ 'ఎవరయితే నేమి?' అనేవాడు. ఆరోజుల్లో అతడు ఎవరితో మాట్లాడినా వితంతువుల దుర్దశను గురించే - వితంతూద్వాహాలను గురించే.

తరువాత శీఘ్రకాలములోనే అనేక మంది సంస్కర్తల సమక్షములో, గౌరవనీయులైన అధికారుల సాన్నిధ్యములో, కొన్ని వందలమంది ప్రేక్షకులు 'ఆదర్శ వివాహమ'ని కరతాళధ్వనులు చేస్తూండగా, అనంతరావు, కాంతిమ్మ అన్న వితంతువును వివాహము చేసుకొన్నాడు. వివాహము ఆ శరణాలయంలోనే అతివైభవంగా జరిగింది. అనంతరావు ధైర్యసాహసాలను గురించి శబ్దవైచిత్రితో పెద్ద లనేకులు గంభీరోపన్యాసాలు చేశారు. ఎన్ని కబుర్లయినా చెప్ప వచ్చుగాని - కార్యాచరణకు పూనుకోవటము సామాన్యమా మరి! మొదట అన్నిటికీ సమ్మతించిన యువకు లెందరో ముహూర్తము రేపనగా మనస్థైర్యము సడలి-పలాయనము చేసేవారు. అనంతరావు నిశ్చలమయిన దీక్షగలవాడు కనుక కార్యము సఫలమయిందని సంభ్రమాశ్చర్యాలను ప్రకటించారు. అనంతరావు దంపతులను చాలా మంది అభినందించారు; సన్మానించారు; గౌరవించారు; ప్రశంసించారు.

కాంతమ్మ అనంతరావుల వివాహాన్ని గురించి పొగడని పత్రిక లేదు. ఈ వార్త వాయుప్రసారమువలె పట్టణాలకూ, పల్లెలకూ పాకిపోయింది.

పట్టభద్రుడయి, అనంతరావు సెలవులలో వస్తున్నాడని ఇంటిదగ్గర తండ్రి ఎదురు తెన్నులు చూస్తున్నాడు. చాలా రోజుల నుంచీ అనుకుంటున్న సంబంధాలను కూతుళ్ళిద్దరికీ నిశ్చయించ వచ్చుననుకున్నాడు. వాళ్ళ పెళ్ళిళ్లు కాగానే కొడుక్కు కూడా ఒక అయినింటి పిల్లను చూసి ముడిపెడదామనుకున్నాడు.

ఆ ఉదయము రైతులతో మాట్లాడి వాళ్ళను సాగనంపి లోపలికి వస్తుండగా, పెద్దక్షరాలతో అనంతరావు వివాహాన్ని గురించి ప్రకటించిన పత్రికను ఎవరో ఆయన చేతికి అందించారు. "ఫోటోలు కూడా ఉన్నాయి పూలహారాలతో" అంటూ వివరాలు చదువుదామని కళ్ళజోడు పెట్టుకొని చూస్తూనే గోడకు చేరగిలబడిపోయాడు. నిలువునా నీరయిపోయాడు!

ఈ వివాహ ఫలితముగా సీతయ్యగారి సంసారములో అనేక మార్పులు జరిగాయి. మాట ఇచ్చిన సంబంధాలు రెండూ తప్పిపోయాయి. బంధువులందరూ బహిష్కరించారు. వృద్ధాప్యములో కలిగిన మనస్తాపము వల్ల సీతయ్యగారి ఆరోగ్యం చెడిపోయింది.

ఆ కాలంలో ప్రౌఢ వివాహాలు ఆచారములో లేవు కుమార్తెలవివాహసమస్య వృద్ధుడిని పీడించటం మొదలుపెట్టింది. అనంతరావు చేసుకున్న వివాహమువల్ల కలిగిన లోపాన్ని కప్పిపుచ్చ గలిగిన పెద్ద మొత్తాన్ని కట్నంగా ఇవ్వగలిగిఉంటే సీతయ్యగారికి మంచి సంబంధాలు దొరికేవేమో! ఒక చేత్తో కంటినీరు తుడుచుకుంటూ వివాహయోగ్యత లేని ముగుసలికి తన ముద్దు కూతుళ్ళను కట్టబెటవలసి వచ్చింది. తండ్రి దుఃఖాన్నీ తమ దురవస్థనూ తలచుకొని తల్లి లేని ఆ ఆడపిల్లలిద్దరూ ఎంత వ్యసనపడ్డారో దురూహ్యము.

వృద్ధాప్యములో తనకు మానసికాందోళన కలిగించిన కుమారుడిమీద వృద్ధుడికి మమకారము వశించలేదు. సంక్షోభ జనితమయిన కోపములో—ఏ దురుసుమాటలతో నయినా జాబు వ్రాస్తే క్షమించమనీ, ఒక్కసారి వచ్చి కంటికి కనబడమనీ అదే తనకు ప్రాణవాయువనీ ప్రబతిమిలాడుతూ సీతయ్యగారు అనంతరావుకు జాబులు వ్రాశాడు. నిత్యమూ తపాలావాడు వచ్చేవరకూ వాకిట్లో కర్రసానుకొని నిలువబడి, వాడు తమ ఇంటిని దాటిపోగానే, లోపలికివచ్చి కళ్లు తుడుచుకొనేవాడు.

అంతలో వృద్ధులకిచ్చిన కుమార్తెలలో రెండవఆమె వితంతువై తిరిగి తండ్రి దగ్గరికి చేరుకున్నది. కుమారుడికొరకు ఏడ్చి ఏడ్చి దృష్టిమాంద్య మేర్పడిన సీతయ్యగారికి కుమార్తె వైధవ్యము కరవులో అధికమాస మయింది. స్థితిగతులు వివరించి ఎన్ని జాబులు వ్రాసినా అనంతరావు హృదయము కరుగలేదు.

తన సంతానపు వైఖరి తలచుకొని వృద్ధుడు కుమిలిపోయేవాడు. చివరికి సీతయ్యగారు తన జీవితములో అనంతరావును తిరిగి చూడలేకపోయాడు.

తన తండ్రి ఎంత గుణవంతుడు!

తనమీద ఆయన కెంత మమకారము!

వృద్ధాప్యములో తాను ఆయన నెంత దుఃఖపెట్టాడు!

అనంతరావుకు తండ్రి మాట తలపుకు రాగానే కళ్ళవెంబడి నీళ్ళు రాలేయి. తానెంత కఠినుడు కాకపోతే తనయెడల అమిత వాత్సల్యము చూపిన తండ్రి హృదయాన్ని బద్దలు చేస్తాడు?

ఈ ఆలోచనతో అనంతరావుకు మరిగిన నూనె ఒక్క ఒంటిమీద పడినట్టుగా చురుక్కుమన్నది. ఈ బాధలో మరొక భయంకరమైన విషయము స్మృతిపథాన మెరిసింది. 'కొంపతీసి...తండ్రిని దుఃఖ పెట్టటములో శేఖరానికి తనపోలిక రాలేదుకదా!'

పుండుమీద కారము చల్లితే మండినట్లు అనంతరావు హృదయము భగభగ మండిపోయింది. ★

అభినవ న్యూటన్

"వేడివలనవస్తువులు వ్యాకోచము, చలివలన సంకోచము పొందును." అనే విషయమై సైన్సు మేష్టరు అరగంటసేపు పాఠంచెప్పి సుబ్బారావును పిలిచి ఒక ఉదాహరణచెప్పమన్నారు.

సుబ్బారావు :— వేసవిలో పగటికాలముఎక్కువగును, రాత్రి కాలము తక్కువగును.

పండిత డి గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్)లిమిటెడ్,
మద్రాసు-17.